ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
గురువారం 1 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 4 pm

# వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.111 పెంపు



**14 కిలోల దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు**

న్యూఢిల్లీ, ప్రజాస్వరం
19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచి, దేశవ్యాప్తంగా అమలు చేసింది కేంద్రప్రభుత్వం. దీంతో 19 కేజీల ఎల్పీజీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ రూ. 1,691కి చేరింది. 14 కిలోల దేశీయ ఎల్ పీజీ సిలిండర్ల ధరలు దేశవ్యాప్తంగా మారలేదు, గృహ వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. చమురు మార్కెటింగ్ కంపెనీలు జనవరి 1వ తేదీ నుండి 19 కిలోల వాణిజ్య ఎల్ పీజీ సిలిండర్ ధరను రూ. 111 వరకు పెంచడంతో 2026 సంవత్సరం భారతదేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్ పీజీ వినియోగదారులకు షాక్ తగిలింది. సవరించిన ధరలు హోటళ్ళు, రెస్టారెంట్లు, తినుబండారాలు, ఇతర వ్యాపార సంస్థలు ఉపయోగించే వాణిజ్య సిలిండర్లకు వర్తిస్తాయి.



# హేమలత శేఖర్‌గౌడ్‌ను కలిసిన పురం మహేష్

మనోహరబాద్ ( ప్రజాస్వరం) : జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ ను మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు రేణుకుమార్, వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ, దండుపల్లి మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, మనోహరాబాద్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, నాయకులు భిక్షపతి, నరేందర్ గౌడ్, కేసబోయిన కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ కిక్కు..

**డిసెంబర్ 28 నుంచి 31 వరకు దాదాపు రూ. 1,230 కోట్ల అమ్మకాలు**

**హైదరాబాద్ ,ప్రజాస్వరం**
తెలంగాణలో లిక్కర్ అమ్మకాలు కొత్త రికార్డు క్రియేట్ చేసింది. సాధారణంగా పండుగలు, ప్రత్యేక రోజుల్లో . ఈసారి రికార్డు స్థాయిలో లిక్కర్ అమ్మకాలు పెరగడానికి రకరకాల కారణాలు లేకపోలేదు. డిసెంబర్ లో కొత్త మద్యం పాలసీ వచ్చింది. దీనికితోడు సర్పంచ్ ఎన్నికలు రావడం మరొక కారణంగా చెబుతున్నారు.
మద్యం కొత్త పాలసీ రావడంతో లిక్కర్ డిపోల నుంచి మద్యం స్టాక్ ఎప్పటికప్పుడు బయటకు వెళ్లింది. చివరినెల డిసెంబర్ లో అదిరిపోయే కిక్ తో ముగింపు పలికింది తెలంగాణ ఎక్సైజ్ శాఖ. ఒక్కసారి వెనక్కి వెళ్తే.. 2023 మద్యం పాలసీ తర్వాత డిసెంబర్ లో కేవలం రూ.4,291 కోట్లు మాత్రమే వచ్చాయి. ఈసారి రూ. 5, 150 కోట్లకు చేరింది.
**అయితే డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీనికితోడు ప్రత్యేక ఈవెంట్లకు పర్మిషన్ ఇవ్వడంతో అమ్మకాలు పెరిగినట్టు సమాచారం. చలికాలం కావడంతో బీర్ల సేల్స్ తగ్గుతాయని తొలుత భావించారు. దాదాపు 28 లక్షల కేస్ లు అమ్మకాలు జరిగినట్టు తెలిపారు.**

**డిసెంబర్ నెలలో చివరి నాలుగు రోజులు ఊహించని విధంగా లిక్కర్ అమ్మకాలు జోరందుకున్నాయి. డిసెంబర్ 28 నుంచి 31 వరకు దాదాపు రూ. 1,230 కోట్ల అమ్మకాలు జరిగినట్టు ఎక్సైజ్ గణాంకాలు చెబుతున్నాయి. లిక్కర్ షాపుల్లో క్షణం తీరిక లేకుండా వ్యాపారం సాగినట్టు తెలుస్తోంది. డిసెంబర్ 28న-రూ.182 కోట్లు, 29న- 282 కోట్లు, 30న-375 కోట్లు, 31న రూ.400 కోట్ల పైగా మద్యం డిపోల నుంచి వైన్ షాప్ లకు సరకు చేరింది.**





**నటి పవలా శ్యామలకు సజ్జనార్ పరామర్శ**

న్యూఇయర్ వేడుకలను హైదరాబాద్ సీపీ కమిషనర్ సజ్జనార్ వినూత్నంగా జరుపుకొన్నారు. ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్ ' వేదికగా షేర్ చేశారు. **హైదరాబాద్, ప్రజాస్వరం**



# న్యూఇయర్ వేళ స్విట్జర్లాండ్‌లో పేలుడు

**40 మంది మృతి.. మరో 100 మందికి పైగా గాయాలు**

**స్విట్జర్లాండ్**
నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్ లో పేలుడు సంభవించింది. స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలోని ఓ బార్ లో ఈ ఉదంతం జరిగింది. ఈ ప్రమాదంలో 40 మంది మృతి.. మరో 100 మందికి పైగా గాయాలయ్యాయి. న్యూ ఇయర్ వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఘటన జరిగింది. క్రాకర్స్ పేలడంతో పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మం,న్యాయం మనవైపు..

**తెలంగాణ భవన్‌లో పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**



కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం ప్రారంభమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
గెలుపోటములు తాత్కాలికమని.. ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతమనిఅన్నారు. తెలంగాణ భవన్‌లో పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. "యూరియా కోసం రైతులు చలికి వణుకుతూ క్యూలైన్‌లో ఉన్నారన్నారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటై మనపై కత్తులు దూస్తున్నాయన్నారు. మనల్ని తుదముట్టించేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు మనల్ని ఎవరూ ఏం చేయలేరు. మనం విజయం సాధిస్తాం.. ధర్మం మనవైపు ఉంది'' అని కేటీఆర్ అన్నారు.

# లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ , ప్రజాస్వరం**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను హైదరమర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు ఆయన సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు.

**రాష్ట్ర ప్రజలందరికీ సీఎం విషెస్.**
ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2026 సంవత్సరం తెలంగాణ పురోగతిలో అద్భుతమైన మైలురాళ్లను అధిగమిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

- **రైతులు, యువత, మహిళలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా రూపొందించిన విజన్-2047 లక్ష్యాలను సాధించేందుకు మరింత వేగవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల మద్దతు, సహకారంతో తెలంగాణను వేగవంతమైన అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.**



# నర్సారెడ్డికి సత్కారం



**మనోహరబాద్ ( ప్రజాస్వరం) :**
గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మనోహరాబాద్ మండలం లోని నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కలిసి నర్సారెడ్డి ని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.ఆయనను కలిసిన వారిలో మనోహరాబాద్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, కాళ్లకల్ మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం , వార్డు సభ్యులు సాయం బాబు, పురం సత్యనారాయణ లతో పలువురు నాయకులు ఉన్నారు.